# చైర్మన్ గిరి ఎవరిని వరించునో?







ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 15 ఫిబ్రవరి, 2026 | పేజీలు :06


# ఏడుపాయల మహాజాతరకు సర్వం సిద్ధం



**నేటి నుంచి మూడు రోజులపాటు మహా జాతర**

**10 లక్షల పైగా భక్తులు వస్తారని అంచనా**

**కళకళలాడుతున్న ఏడుపాయల**

**ఆకట్టుకునేలా స్వాగత తోరణాలు, శివుడి ప్రతిమ**

**దర్శనానికి క్యూలైన్ల ఏర్పాటు**

**ప్రజాపక్షం/పాపన్నపేట:**తెలంగాణలో రెండవ అతి పెద్ద మహా జాతర ఏడు పాయల.. వనదుర్గాదేవి క్షేత్రంలో వరకు మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు మహా జాతర జరగనున్నది. ఈ జాతరకు సుమారు పది లక్షల మేర భక్తులు వస్తారని అధికారులు అంచనా వేసి భారీ ఏర్పాటు చేశారు. ఏడుపాయల వనదుర్గా దేవి క్షేత్రంలో జరుగనున్న మహాజాతరకు రాష్ట్ర,రాషేతర ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో విచ్చేస్తూ ఉంటారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు లక్షల్లో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాల్గొని వెళ్తుంటారు. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. అమ్మవారి ఆలయం రంగు రంగు పూలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సింగూర్ నుండి నీటిని విడుదల చేయడంతో మంజీరా నది అమ్మవారి ఆలయం నుండి గలగల పారుతుంది. ప్రత్యేక క్యూలైన్ లో చలవ పందిళ్లు, వీధిలైట్లు, రంగురంగుల విద్యుత్ దీపాలతో వెల్కమ్ బోర్డులు, స్నానాలకు షవర్ బాతులు, బస్టాండ్ నుండి ఆలయం వరకు మినీ బస్సులు, ప్రసాద కౌంటర్లు, విఐపి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్ లు,భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ లో ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు వివిధ శాఖల అధికారులు జాతరలో విధులు నిర్వహించనున్నారు.

# ఘనంగా మెరీడియన్ స్కూల్ ప్రారంభోత్సవం

**విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నత విద్యను అందించాలి * వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ప్రజాపక్షం/హనుమకొండ :** మెరీడియన్ స్కూల్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ సంధర్భంగా విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నత విద్యను అందించాలని మెరీడియన్ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో కొత్త నిర్వచనాన్ని అందించేందుకు హనుమకొండ పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి మెరీడియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆరెపల్లి లో శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నత విద్యను అందించాలనేటువంటి దృఢ సంకల్పంతో మెరీడియన్ పాఠశాలను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్నేషనల్ స్థాయి లో విద్యను హనుమకొండ పరిసర వాసులకు అందించాలనే అటువంటి వారి ఆలోచన విధానాన్ని ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర రాజధానిలో అనేక బ్రాంచులు కలిగిన మెరీడియన్ సంస్థ హనుమకొండ లో విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నత, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, అందుకు యాజమాన్యం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, హన్మకొండలోని వాగ్దేవి కళాశాలల ఛైర్మెన్ దేవేందర్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు రాజేష్, శ్రీకాంత్ రెడ్డి, జెన్నారెడ్డి, చంద్రశేఖర్, సతీష్, ప్రొఫెసర్ వద్దే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి:కలెక్టర్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో 11 పాఠశాలలకు చెందిన మార్చి 2026 పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల కోసం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమంలో కలెక్టర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విజయోస్తు పుస్తకాలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాస్, ఎంఈవో కళావతి, మోటివేషన్ స్పీకర్ బ్రహ్మారెడ్డి, హైకోర్ట్ అడ్వకేట్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సర్పంచ్‌లు కృష్ణమూర్తి, రవి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**ప్రజాపక్షం/జనగామ:** అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌కు చెందిన జిట్ట మహేష్, నవనీత, వర్షిత్, కృతికల సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో శ్రీనివాస్, కన్నా రాజ్ కుమార్, అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, నరేష్, నరసింహులు, అఫ్రోజ్, అనిల్, వెంకట్, విశ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ఆబాద్ లయన్స్ ఆధ్వర్యంలో వెండర్ గొడుగుల పంపిణీ

**ప్రజాపక్షం/జనగామ:** లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డుపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు నీడనిచ్చే వెండర్ గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరుశరాములు మాట్లాడుతూ చిరు వ్యాపారుల అవసరార్థం గొడుగులు వితరణ చేయడం అభినందనీయమన్నారు. క్లబ్ పూర్వ అధ్యక్షుడు పబ్బ చంద్రశేఖర్ సౌజన్యంతో గొడుగులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ, కోశాధికారి ప్రవీణ్‌కుమార్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పదవి పద్మశాలీలకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/జనగామ:** మున్సిపల్ చైర్మన్ పదవి పద్మశాలీ 19వ వార్డు కౌన్సిలర్ దోర్నాల అనిత వెంకటేశ్వర్లుకు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పోపా గౌరవ అధ్యక్షులు డా. కూరపాటి రమేష్ అన్నారు. పట్టణంలోని కళ్లెంలో గల మార్కండేయ భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పోపా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు ప్రొ. మల్లయ్య, రమేష్, బాలరాజు మాట్లాడుతూ రానున్న రోజుల లో జరుగబోయే ఎన్నికలలో పద్మశాలి కులస్థులకు అన్ని పార్టీలు గురిచి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, జనార్ధన్, బాలనర్సయ్య, కృష్ణమూర్తి, ఉపేందర్, ఏకనాథం, రామస్వామి, ఆంజనేయులు, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నిఘా నేత్రాలు ఏర్పాటు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** దొంగతనాల నివారణకు, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి నిఘా నేత్రాలు దోహద పడతాయని సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గ్రామ నిధుల నుండి 3 సీసీ కెమెరాలు సుమారు 60 వేల రూపాయల విలువ గల కెమెరాల ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిఘా నేత్రాల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు, దొంగతనాలు వంటి వాటిని అరికట్టవచ్చన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి భూపతి రెడ్డి, మ్యాదరి నర్సింలు, పోశెట్టి, పిట్ల రమేష్, వడ్ల యాదగిరి, బోయిని బాలరాజు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల హామీలను మరచిన కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** అసెంబ్లి ఎన్నికల నాటికి ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ కాలేదని...కాంగ్రెస్‌కు గుడ్డి మెల్ల లాంటి ఫలితాలు మాత్రమే వచ్చాయన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో నాడు గులాబి పార్టీకి 32 జిల్లా పరిషత్‌లు, 95 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఓటింగ్ సరళిని గమనిస్తే అసెంబ్లి ఎన్నికల నాటికి ప్రజలు కాంగ్రెస్ పార్టీ కుండ పగలగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయం అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో దౌర్జన్య పూరిత విధంగా పోలీస్ రాజ్యంలో ఎన్నికలు జరిగాయని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో రైతే ప్రథమ ప్రాధాన్యంగా రైతు బంధు, రైతు బంధు లాంటి పథకాలను అమలు చేసి మాజీ సిఎం కేసీఆర్ అద్భుత పాలన అందించారన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్. సాగు నీరు, తాగు నీరు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన మహిళలకు రూ.2500, పింఛన్లు 4వేల పెంపు, ఆడ బిడ్డల పెండ్లికి తులం బంగారం హామీలు నేటికి అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చెప్పి పురుషులకు డబుల్ చార్జీలు, బస్సు పాస్ ధరలు పెంచారని మండిపడ్డారు. రెండు ఏండ్ల పాలనలో సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క మంచి పని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, నాయకులు కడవేర్గు రాజనర్సు, మామిండ్ల ఐలయ్య, శ్రీహరి తదితరులు ఉన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి బిఆర్ఎస్‌లో చేరిక



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీ 17వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన మహమ్మద్ చాంద్ మియా శనివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. చాంద్ మియాకు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న చాంద్ మియాకు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయనకు బిఆర్ఎస్ పార్టీ బి ఫామ్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. చాంద్ మియా పార్టీలో చేరడంతో దుబ్బాక మున్సిపల్‌లో బిఆర్ఎస్ బలం 12కు చేరింది.

# నేత్రపర్వంగా సీతారామ కళ్యాణం



**ప్రజాపక్షం/కొడిపల్లి:** మండల పరిధిలోని రాజిపేట గ్రామంలో శనివారం శ్రీ ఆంజనేయస్వామి మూడవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నేత్రపర్వంగా సాగింది. పురోహితులు బాపూరావు శర్మ ఆధ్వర్యంలో మనోజ్, రామకృష్ణ శ్రీ సీతారాముల కళ్యాణం, ఆంజనేయ స్వామి దేవతామూర్తుల పంచామృతాభిషేకం, చందనలంకరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో సీతారామ కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా నిర్వహించారు. కళ్యాణంలో గ్రామ సర్పంచ్ బాంచ దుర్గమ్మ నాగభూషణం, నాయకులు ఇందిరా అశోక్ గౌడ్ కళ్యాణంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన నాగభూషణం పటేల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని పరిసర గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్, ఊరట్ల శివ, గణేష్ గౌడ్, గంగారాం గౌడ్, మల్లేశం యాదవ్ యాదగౌడ్, మోహన్ గౌడ్, సత్యనారాయణ, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు యువకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏజ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత హియరింగ్ టెస్ట్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి:** సంగారెడ్డి పట్టణంలోని దిహ్యోప్ నెస్ట్ రిహాబిలిటేషన్ , ఓల్డ్ ఏజ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత హియరింగ్ టెస్ట్ ,హెల్త్ చెకప్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అన్వీ హియరింగ్ సొల్యూషన్ తో కలిసి నిర్వహించగా వృద్ధులకు వైద్య సహాలు ,ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. క్యాంప్‌లో హియరింగ్ పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు ,కంటి , దంత స్క్రీనింగ్ అలాగే వైద్యుల కన్సల్టేషన్ సేవలు అందించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ ప్రమీల రత్నకర్ మాట్లాడుతూ ఈ కార్యమము ద్వారా ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడానితో పాటు సమాజ సేవలో అందరని భాగస్వామ్యంగా నిలిచామన్నారు. ప్రస్తుతం వృద్ధా శ్రమములో ఐదు మంది వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముబారక్ పూర్ నవీన్ యాదవ్, లాయర్ వేణుగోపాల్‌రావు ,డాక్టర్లు, నర్సులు, సిబంది స్వరూప, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల కూలీపని పైసలు ప్రభుత్వం చెల్లించాలి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ(ఎన్ఆర్ఈజీఎస్) పనులు జిల్లా ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో, నూతన సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ల ఆధ్వర్యంలో 2026 సంవత్సరం ఫిబ్రవరి నెలలో సోమవారం నూతనంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించింది. విధితమే కాగ మండలంలో గత 2025. సంవత్సరం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు చేయగా ఆ చేసిన పనులకు గాను ఇంతవరకు కొంతమందికి 100, రోజుల పనులు చేసిన వారికి పైసలు తమ ఖాతాలలో జమ కాలేదని అయినా కూడా ఇప్పుడు 2026, సంవత్సరం ప్రభుత్వ అధికారులు మళ్లీ వంద రోజుల పనులు చేపట్టడంలో అంతర్యమేంటని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మండల జిల్లా ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్, స్పందించి గత సంవత్సరం 2025, వందరోజులు పనులు చేసిన పైసలు తమ తమ ఖాతాలలో జమచేసి నూతనంగ పనులు చేపట్టాలని చేస్తు మండల ప్రజలు కోరుతున్నారు.

## స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** వెంకటాపూర్ మండలం నర్సాపూర్ సెక్టార్ రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గుంటూరుపల్లి, రామమాను జాపూర్,చెంచు కాలనీ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉన్న స్కూల్ పిల్లలకు ఫ్రీ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామనుజా పూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్, ఉప సర్పంచ్ రావుల రవి హాజరై చిన్నారులకు యూనిఫామ్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల టీచర్ రజిత, అంగన్ వాడీ టీచర్లు వరలక్ష్మి ,ఎనగందుల సునీత,కట్ల పూజారాణి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వానికి కట్ల సదానందం రాజీనామా

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి పార్టీ క్రియాశీల సభ్యుడు తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వానికి తాను రాజీనామా చేసిన లేఖను బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్‌కు అందించినట్లు ఆయన తెలిపారు. అందులో తన రాజీనామా ఆమోదించాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈనెల 11న జరిగిన జనగామ మున్సిపల్ ఎన్నికలలో జిల్లా నాయకత్వ లోపం కారణంగానే గెలిచే బిజెపి అభ్యర్థులు కొందరు ఓడిపోయారన్న కారణం చేత ఆయన బిజెపి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి సిఎం కప్‌లో సత్తా చాటిన సర్పంచ్ కవిత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** క్రీడలలో వయసుతో సంబంధం లేదని, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని కొడవటూర్ సర్పంచ్ నీల కవిత నిరూపించారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడలలో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచి రెండు పతకాలను కైవసం చేసుకున్నారు. మహిళల విభాగంలో జరిగిన 100 మీటర్ల పరుగులో నీల కవిత ప్రథమ స్థానంలో నిలిచారు. 4 కిలోల షాట్‌పుట్ విభాగంలో కూడా తన సత్తా చాటి మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. విజేతగా నిలిచిన నీల కవితను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేకంగా అభినందించి గోల్డ్ మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శతరుద్రాభిషేక పూజలతో పునీతమైన కొడవటూర్ శైవక్షేత్రం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కొడవటూర్ (సిద్దులగుట్ట) శ్రీ సిద్దేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండో రోజైన శనివారం ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, జూనియర్ అధికారులు భాను ప్రకాశ్‌రెడ్డి, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, నగమేశ్వర్, దాత బిమ్ రెడ్డి, కవిత, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** విద్యుత్ సమస్యలను అధిగమించేదుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని లలితా చంద్రమౌళీశ్వర క్షేత్రము వరకు కొత్తగా10 ఎలక్ట్రిక్ పోల్స్ ఏర్పాటు చేసి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఏఇ శ్రీధర్‌రెడ్డి,అధికారుల సహకారంతో గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించామని,అలాగే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెపి యాదవ్, కిషన్ యాదవ్,రఫీ,నర్సింలు,హరీశ్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంపు

ప్రజాపక్షం/భూపాలపల్లి :భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. వరంగల్ అగర్వాల్ ఐ ఆస్పత్రి, భూపాలపల్లి సుగుణ డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో ఈ ఉచిత క్యాంప్ నిర్వహించగా విశేష స్పందన లభించింది. పాఠశాలలోని నర్సరీ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా హెల్త్ చెకప్ చేశారు. ప్రధానంగా కళ్ళు, డెంటల్ తో పాటు సాధారణ చెకప్ లు చేశారు. ఏ పాఠశాలలో లేని విధంగా వినూత్న రీతిలో ఆక్స్ఫర్డ్ పాఠశాలలో హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్, ప్రిన్సిపాల్ సంగీత, కరన్‌లు మాట్లాడుతూ, చదువుతోపాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు అలాగే వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం ఈ ఉచిత క్యాంపుకు శ్రీకారం చుట్టమని వివరించారు. ప్రస్తుత నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు.

## ఉచితంగా సిసిటివి కెమెరాల ఏర్పాటు..

నడికూడ /ప్రజాపక్షం: ముస్త్యాలపల్లి యుపిఎస్ పాఠశాలలో ఉచిత సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో మిలాన్ గ్రూప్ సేవా కార్యక్రమానికి ప్రశంసలు కురిపిస్తున్నారు. నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోని యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో భద్రతా చర్యలు మరింత బలపడ్డాయి.సీసీటీవీ రంగంలో 15 ఏళ్ల అనుభవం కలిగిన మిలాన్ గ్రూప్,ప్రభుత్వ పాఠశాలల్లో భద్రతను పటిష్టం చేయాలనే లక్ష్యంతో సేవాభావంతో ముందుకు సాగుతోంది. తెలంగాణవ్యాప్తంగా ప్రతి నెల ఒక ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసి ఉచితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముస్త్యాలపల్లి యుపిఎస్ పాఠశాలలో కెమెరాల ఇన్‌స్టాలేషన్ విజయవంతంగా పూర్తికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కెమెరాల ద్వారా పాఠశాలలో భద్రతతో పాటు క్రమశిక్షణ మరింత పెరిగి,విద్యార్థుల రక్షణకు గణనీయమైన ఉపయోగం పడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు.మిలాన్ గ్రూప్ (అజ్జు భాయ్) చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని ముస్త్యాలపల్లి సర్పంచ్ మేకమల్ల వెంకటేష్,ప్రశాంత్,పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ కొనియాడారు.ఇలాంటి సేవలు గ్రామీణ పాఠశాలల భవిష్యత్తును మెరుగుపరుస్తాయని సర్పంచ్ వెంకటేష్ పేర్కొన్నారు.

## మీ త్యాగాన్ని ఈ నేల మరువదు..

ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్

ప్రజాపక్షం/నడికూడ : నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పుల్వామా దాడిలో మరణించిన అమర జవాన్లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ 2019లో పుల్వామా ఆత్మాహుతి ఉగ్ర దాడిలో సుమారు 40 మంది సైనికులు మరణించారని,వారి మరణం ఈ దేశం మర్చిపోదని, వారి త్యాగం ఈ నెల మరువదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచ రాజు కుమార్,పుల్లూరి రామకృష్ణ,విద్యార్థిని విద్యార్థులు ఆయాలు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు ఘన నివాళి



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హైస్కూల్లో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా అమర వీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఉపాధ్యాయులు 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి గురించి విద్యార్థులకు వివరించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగస్ఫూర్తి ప్రతి భారతీయుడు ఎప్పటికీ మరవకూడదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పున్నూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, "దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లు మనందరికీ ఆదర్శప్రాయులు. వారి త్యాగం వలననే మనం ప్రశాంతంగా జీవిస్తున్నాం. విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవరచుకోవాలి. అమర వీరుల స్ఫూర్తిని జీవితాంతం గుర్తుంచుకోవాలి" అని తెలిపారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ అమర వీరుల సేవలను స్మరించుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయులు కర్రె తిరుపతి, సరితా, లావణ్య, ఆశా బేగం, కృష్ణ, రమేష్, సరిత, శ్రావణి, శ్వేత, స్వప్న, కవిత, మమత,అనుష, గీత, కావ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుండే పోటీతత్వం అలవర్చుకోవాలి

ప్రజాపక్షం/నడికూడ : సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని రాయపర్తి,వరికోల్,నడికూడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలలో దుష్పరిణామాలపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా. పల్లెపాడు దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదవాలి అన్నారు,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎలాంటి బలహీనతలు ఉండరాదని ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలని, బలహీనతలు జయించిన వారే బలవంతులు అవుతారని విద్యార్థులు చదువులతోపాటు ఆటలు ,వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా లో సుమారు 500 మంది విద్యార్థిని,విద్యార్థుల సృజనాత్మకత ను వెలికితీయడానికి ఉపన్యాసం,వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి,ప్రోత్సహిస్తామని తెలియజేసారు.విద్యార్థులకు సమాజంలో జరిగే అంశాల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్య పరుస్తున్నామని బాలల హక్కులు,రక్షణ చట్టాలు,సహకార వ్యవస్థలు,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మొదలగు విషయాలను తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్వోదయ నిర్వహించిన పోటీలో గెలుపొందిన 90 మంది విద్యార్థులకు బ్యాగ్స్,నోట్ బుక్స్ అందజేశారు.ఎంఈవో హనుమంతరావు మాట్లాడుతూ సర్వోదయ సంస్థ వారు విద్యార్థులను ప్రోత్సహించి వారికి భవిష్యత్తు ప్రణాళికలు గురించి,చట్టాలపై అవగాహన కల్పించినందుకు వారికి అభినందనలు తెలియజేయడం తెలియచేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు సర్వోదయ ఫీల్డ్ కోఆర్డినేటర్ రవీందర్,సుహాసిని పాల్గొన్నారు.

## పశుపతినాథ్ దేవస్థానం దశమ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/ ఎల్కతుర్తి: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో దశమ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ స్వామివారి కృపతో ఉత్సవాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయని తెలిపారు.ఉదయం నుంచే స్వామివారికిపంచామృతాభిషేకం సహిత రుద్రాభిషేకాలు, రుద్ర హోమం కార్యక్రమంలో విజయ భావనా రుషి, సుశీల రత్నాకర్ రావు దంపతులు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేసి భక్తులకు అన్నప్రసాదం, అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి,కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ అంబల అనిల్ కుమార్,గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల హర్షధ్వానాల మధ్య ముగిశాయి.

## న్యాయం కోసం బాధిత కుటుంబానికి పోరాటం



ప్రజాపక్షం/కమలాపూర్:దారి కోసం చేపట్టే రిలే నిరాహార దీక్షల్లో ఈనెల 15న కమలాపూర్ లో చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయండని గన్నారపు సరోజన, రాష్ట్ర అధ్యక్షురాలు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కమలాపూర్ గ్రామానికి చెందిన లేట్ మొగిలిచర్ల లక్ష్మవ్వ ఇంటి బాటని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మొగిలిచర్ల బిక్షపతి లచ్చవ్వ కుటుంబ సభ్యులపై దాడి చేసి గోడ నిర్మించుకున్న విషయంలో గత ఐదేళ్ళుగా పోరాడితే న్యాయం జరగని పక్షంలో డిసెంబర్ 3న పంచాయతీ ఎన్నికల సందర్భంగా రిలే దీక్షలు చేపట్టారు. అయినప్పటికి సమస్య పరిష్కారం కాకుండా బిక్షపతి అడ్డుకోవడంతో ఆవేదనకు గురై ఆకస్మికంగా జనవరి 17న మృతి చెందారు. గత ఐదేళ్ళుగా ఎమ్మెల్యే, ఎంపిడీవో, సర్పంచ్, ఎమ్మార్వో, కలెక్టర్ చుట్టూ తిరిగినప్పటికి సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రభుత్వ ఉపాధ్యాయుడు బిక్షపతిని సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి దారిని వెంటనే పునరుద్దరించాలని కమలాపూర్ న్యాయ పోరాట కమిటి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న 75వ రిలే దీక్షల సందర్భంగా ఛలో కమలాపూర్ పిలుపునివ్వడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణలో ఎర్ర మోహన్ కృష్ణ, రాష్ట్ర కోశాధికారి కేవీఎన్పిఎఫ్ మొగిలిచర్ల శిరీష, మొగిలిచర్ల విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలలో చిరు వ్యాపారుల సందడి

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలతో పాటు క్షేత్రం లోని గోదావరి రహదారిలో చిరు వ్యాపారుల సందడిగా మారింది.వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన చిరు వ్యాపారులు క్షేత్రంలో తాత్కాలిక గుడారాలతో రకరకాల దుకాణాలు ఏర్పాటు చేసి తమ వ్యాపారాలు లాభసాటిగా జరగాలని కోరుకుంటున్నారు.

**స్థానికుల దర్శనానికి ప్రత్యేక సమయం కేటాయింపు**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దర్శనాల కోసం కాళేశ్వరం గ్రామ స్థానికులకు ఆలయ వర్గాలు ప్రత్యేకంగా సమయం కేటాయించారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకొని స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

## సిఎం కప్ జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులు

ప్రజాపక్షం/మహాదేవపూర్;జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన సిఎం కప్ జిల్లా స్థాయి అట్లాంటిక్ పోటీలలో మహాదేవపూర్ క్రీడాకారులు గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల పిడి పూర్ణిమ తెలిపారు.డివైఎస్ఓ చిర్ర రఘు ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో పాఠశాల బాలికలు ఉత్తమ ప్రతిభ కనబర్చిబంగారు,వెండి,కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు.అండర్ 16 విభాగంలో 6 వందల మీటర్ల పోటీలో పెద్ది స్నేహ,ట్రాయాథ్లాన్‌లో మధులత,కాంస్య పతకం సాధించగా అండర్ 16 షాట్ పుట్‌లో సిల్వర్,లాంగ్ జంప్‌లో రాధిక సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎంపిడిఓ రవీంద్రనాథ్,జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,సర్పంచ్ హసీనా బనో అక్బర్ ఖాన్,అథ్లెటిక్ సంఘం కార్యవర్గ సభ్యుడు పూతల సమ్మయ్య,పిడి సాంబమూర్తి,జితెందర్,వీరన్న,మహేందర్,లక్ష్మణ్,రఘువీర్,పిడి సమ్మయ్య,తదితరులు అభినందించారు.

## ధర్మారంలో షార్ట్ సర్క్యూట్‌తో బ్యూటీషన్ షాప్ దగ్ధం..

సుమారు రెండు లక్షల నష్టం..బాధితుడు నరేష్..

ప్రజాపక్షం/నడికూడ : నడికూడ మండలం ధర్మారం గ్రామంలో మధ్యాహ్నం సమయంలో షార్ట్ సర్క్యూట్ బార్బర్ బ్యూటీషన్ షాప్ పూర్తిగా దగ్ధమైంది సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లిందని గ్రామస్తులు వాపోతున్నారు షాప్ యజమాని నరేష్ వివరాల ప్రకారం మధ్యాహ్నం 12 గంటల సమయం దాకా షాపు నిర్వహించి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లడం జరిగిందని ఇంతలోనే రహదారిపై వెళ్లేవారు షాప్ లో మంటలు వస్తున్నాయని సమాచారం తెలపడంతో షాపు వద్దకు వచ్చేసరికి షాప్ లో ఉన్న బ్యూటిషన్ సంబంధించిన సామాగ్రి,బార్ కు సంబంధించిన సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది అని తెలిపారు.రెక్క ఆడితే గాని డొక్కాడని నరేష్ ఈ షాపు నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగించే వాడని అలాంటి షాపు పూర్తిగా దగ్ధం కావడంతో దిక్కుతోచని స్థితిలో నరేష్ ఉన్నాడని కావున ప్రభుత్వం తగు అధిక సహాయం అందజేసి ఆదుకోవాలని వారి జీవనోపాధికి దారి చూపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల చారిత్రక విజ్ఞానయాత్ర

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల చరిత్ర, సామాజిక శాస్త్రాల విభాగాలకు చెందిన 100 మంది విద్యార్థులు శనివారం చారిత్రక– విజ్ఞాన యాత్రకు బయలుదేరారు. యాత్రలో భాగంగా వారు రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు ప్రాంతాలను సందర్శించనున్నారు.కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తరగతి గదుల జ్ఞానానికి పరిమితం కాకుండా ప్రత్యక్ష అనుభవం ద్వారా చరిత్రపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ దాస్, డాక్టర్ రాజు, డాక్టర్ రంజిత్, డాక్టర్ శివ, డాక్టర్ శారద, డాక్టర్ వసంత, డాక్టర్ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి ఏర్పాట్లు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని లోక్యతండ గ్రామంలో శనివారం గ్రామసర్పంచ్ సాంబయ్య ఆధ్వర్యంలో అంగన్‌వాడీకేంద్రం నిర్మాణానికి శనివారం ముగ్గు పోశారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధిహామీ నిధుల నుండి 12 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని సకాలంలో నిర్మాణం చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో పిఆర్ ఎఇ రూపావతి,అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిఘానేత్రాల ఏర్పాటు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని పెట్రోల్ పంపు సమీపంలోని గంజి రమేష్ వ్యవసాయ భావివద్ద,మల్లికుదుర్ల గ్రామశివారులో సోలార్ సిస్టం నిఘానేత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై ఎసురేష్ తెలిపారు.ఆసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఏమైనా సంఘటలను జరిగితే తక్షణమే వారి ఆచూకిని తెలియజేస్తుంది కనుక మీమీగ్రామాలలో నిఘానేత్రాలను ఏర్పాటు చేసుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శనివారం మండలతహసీల్దార్ హెచ్ కోమి గ్రామ సర్పంచ్ జక్కుల మౌనికసంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలించారు .ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరకు మండలంలోని భక్తులే కాకుండా ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు సమర్పించుకోవడం జరుగుతోంది కనుక భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా సకల ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు.ఆలయ కార్య నిర్వాహకులు అద్దంకి నాగేశ్వర్‌రావు,ఎస్సై ఎసురేష్,అర్చకులు మహేష్‌శర్మ,సిబ్బంది సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన సోమన్న ఆలయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. పాలకుర్తిలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ క్షేత్రంను దర్శించిన వారికి ఒక లక్ష రెట్లు అధికం ఫలితం లభిస్తుందని విశ్వాసం. ఇది హరిహర క్షేత్రం ఈ క్షేత్ర సందర్శనం వలన త్రిసప్త పూర్వ రాజులతో కూడిన మోక్షం లభిస్తుందనడంలో సందేహం లేదు. ఈ దివ్యక్షేత్రం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలో పాంచహ్నినక దీక్షతో 5 రోజులు వైదిక స్మార్త సాంప్రదాయం ప్రకారం జరుగుతాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేడు 15న ఆదివారం స్వామి వారి కళ్యాణం, జాగారణ, 16న సోమవారం రథోత్సవం, బండ్ల జరుగుట, 17న మంగళవారం డోలారోహనం, వసంతోత్సవం, పుష్పయాగం, సదస్యం, పల్లకి సేవ, 18న బుధవారం అగ్ని గుండాలు, మహా అన్నదానంతో జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి.

## కౌన్సిలర్ పదవిని ప్రజలకోసం హుందాగా వినియోగించాలి

బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** బ్లాక్ మెయిల్ బెదిరింపులను లెక్క చేయకుండా నర్సంపేట 10 వ వార్డు జనరల్ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన హన్మకొండ శ్రీధర్ సిపిఎం అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేసి విజయం సాధించడం అభినందనీయమని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. సిపిఎం కార్యాలయంలో బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి 10వ వార్డు కౌన్సిలర్ ఎన్నికైన హన్మకొండ శ్రీధర్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు నిజాయితీగా ఆలోచించి ఓట్లు వేసే వాతావరణం నేడు లేదన్నారు. ప్రజలు ఓట్లను నిజాయితీగా వేసే వీలు లేకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను మురికి కూపంగా మార్చేశారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలతో నిత్యం కలుపుగోలుగా ఉంటూ ప్రజల దైనందిన సమస్యలతో ఉండే నాయకులను ప్రజలు ఖచ్చితంగా గెలిపిస్తారనే దానికి శ్రీధర్ ఎన్నికే నిదర్శనమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచాక అధికారంతో విర్రవీగుతూ బూతులు మాట్లాడటం, బ్లాక్ మెయిల్, సెటిల్మెంట్లు ,భూకబ్జాదారులకు కొమ్ము కాయడం ,బెదిరింపులకు పాల్పడటం రాష్ట్రంలో కొందరు ప్రజాప్రతినిధులకు ఫ్యాషన్ అయిపోయిందన్నారు. మున్సిపాలిటీలోకి నూతనంగా అడుగు పెట్టే పాలకవర్గం హుందాతనంగా వ్యవహరించేలాగా శ్రీధర్ ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో మర్యాదతో మెలగతూనే ఉద్యోగులతో ప్రజల సమస్యల్ని పరిష్కరింప చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు,కోరబోయిన కుమారస్వామి, నర్సయ్య, సుమన్ , నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన ఇంతేజార్‌గంజ్ పోలీసులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాల మీద ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళను స్థానికులు కాపాడి 100కు డయల్ చేయగా బ్లూకోల్ట్ కానిస్టేబుల్స్ మాట్ల రాజయ్య, కృష్ణ వెంటనే వచ్చి ఎందుకు ఆత్మహత్య చేసుకోబోతున్నావని అడగగా తాను బంధువులతో గొడవలు కొన్ని కుటుంబ కలహాలతో గొడవలు జరిగాయని జీవితం మీద విరక్తి చెందిందని అందుకే, ఆత్మహత్య చేసుకోబోయానని పోలీస్ వారికి తన పేరు పూర్తి వివరాలు తెలుపగా తన పేరు లోకబోయిన శారదా భర్త విజేందర్(35) ముదిరాజ్ వారిని కొత్తవాడ ప్రాంతానికి చెందిన వాళ్ళమని వివరాలు తెలిపింది. వెంటనే బ్లూ కోట్స్ పోలీస్ టీం వారు బంధువులకు సమాచారం అందించి మట్టేవాడ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొని వెళ్ళి కౌన్సిలింగ్ ఇచ్చి వారి బంధువులకు అప్పగించారు. కాపాడిన మహిళ బంధువులు చూసి సమాచారం అందించిన స్థానికులకు పోలీస్ వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## శివనామ స్మరణలతో మారు మోగనున్న రామప్పదేవాలయం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** నేడు మహాశివరాత్రి జాతర సందర్భంగా పాలంపేటలోని రామప్ప దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది.నేటి నుండి ఈ నెల 17 వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు సుప్రభాతంతో మొదలయ్యి మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అగ్నిగుండములు దీపోత్సవం మహా మంగళహారతితో కార్యక్రమాలు ముగుస్తాయని దేవస్థానం బిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని, రాత్రి జాగరణ సమయంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్యం తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. సుమారు లక్ష మంది హాజరయ్యే భక్తుల కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా సర్వాంగ సుందరంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భక్తులకు తాగునీటి సరఫరా వైద్య సదుపాయంతో పాటు క్యూ లైన్ విద్యుత్ దీపాలంకరణ, తదితర ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే హనుమకొండ, పరకాల, భూపాలపల్లి, ములుగు, నుండి రామప్పకు బస్సు సౌ కర్యం ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## ఉత్సవాలకు ముస్తాబైన వంగర కైలాస కళ్యాణి క్షేత్రం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** "భారతరత్న"మాజీ ప్రధాని దివంగత పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామ కైళ్యాణి క్షేత్రంలో నేడు జరిగే శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసారు.ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతర అభిషేకాలు,రాత్రి ఏడు గంటలకు శివ కళ్యాణోత్సం,అర్ధ రాత్రి పన్నెండు గంటలకు లింగోద్భవ కాలంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తున్నారు.పి.వి.నరసింహారావు భారత ప్రధానిగా పని చేసిన కాలంలో వంగర గ్రామంలోని ఆయన యింటికి సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్ దళాలు రక్షణ కొరకు గాను కాంపు ఏర్పాటు చేసింది.ఒక రోజు సీఆర్పీఎఫ్ జవాను ఒకరు కలలో శివుడు సాక్షాత్కరించి ఊరి చెరువు మధ్య వున్న దిబ్బపై (ఐలండ్)శిథిలావస్థలో వున్న ఆలయంలో తాను వున్నానని ఆ ఆలయంపై పేరుకుపోయిన రాళ్ల రప్పలు, చెట్లు తొలంగ చాలని కోరడని తెల్లవారి ఆ విషయాన్ని తమ అధికారికి తెలపగా సిఆర్పిఎఫ్ ,గ్రామస్థుల సహకారంతో చెరువు దిబ్బపై శిథిలావస్థలో వున్న ఆలయ రాళ్ల రప్పలు చెట్లు తొలగించగా ప్రాణవట్టం నష్ట పోయిన రెండున్నర అడుగుల శివలింగం ఆ శివలింగం చుట్టూ త్రాచు పాము చుట్టుకొని కనపడింది.

ఈ విషయాన్ని గ్రామస్తులు పి.వి.సోదరుడు పి.వి.మనోహర్ రావుకు తెలుపగా ఆయన దేవాదాయ శాఖ ఆగమ శాస్త్ర పండితులను రప్పించి శిథిలావస్థలో వున్న దేవాలయ పరిస్థితులు గమనించి ఇది కాకతీయ కాలంలో నిర్మతమైన దని ఈ దేవాలయ పునఃనిర్మాణం కార్యక్రమం చేపడితే వంగర గ్రామానికి ఉజ్వల భవిష్యత్తు వుంటుందని తెలుపగా మనోహర్ ఈ విషయాన్ని నాటి ప్రధాని పి.వి.నరసింహారావుకు వివరించగా ఆయన వెంటనే నాటి ముఖ్య మంత్రి విజయభాస్కర్ రెడ్డి ద్వారా దేవాదాయ శాఖ ద్వార ప్రజల భాగస్వామ్యం లేకుండా పదిహేను లక్షల నిధులు పునఃనిర్మాణం కొరకు కేటాయింపు చేశారు.

దేవాలయ అభివృద్ధి మండలి బాధ్యులు మొండయ్య,వెంకటరెడ్డి,సతీష్ రెడ్డి,రమేష్,గోపాల్ రెడ్డి,నల్లగోని రాజు,తిరుపతి రెడ్డి,మల్లయ్య సారథ్యంలో దాతల సహకారంతో గ్రిల్,గ్రానైట్,కలరింగ్ పనులతో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టి పూర్తిచేసారు.పి.వి.మనుమడు రాఘవేంద్ర కాశ్యప్ నేడు ఆలయంలో ప్రత్యక పూజలు నిర్వహించారు.

## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులో కొండూరు విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టు కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థినీలు కొమ్ము శిరీష మొదటి స్థానం, మండల శ్రావ్య రెండవ స్థానం సాధించారు. మండలంలోని మైలారం పాఠశాల విద్యార్థి సిహెచ్ సుహాస్ రాజ్ మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి గాది ప్రవీణ్ రెడ్డి, కటకం రఘు, శంకర్, యాకయ్య, వీరస్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

ప్రధాన్‌మంత్రి జీవన్ జ్యోతి పథకం ద్వారా రూ.2లక్షల భరోసా

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన కీ.శే అనంతగిరి రాణి కొద్ది రోజుల క్రితం విషజ్వరంతో మృతి చెందగా, ఆమె ముందస్తుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెక్కొండ శాఖలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకంలో నమోదు చేసుకున్న విషయం కుటుంబానికి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునిచ్చింది. పథకం నిబంధనల మేరకు ఆమె నామినీ అయిన అనంతగిరి భిక్షపతి ఖాతాలో రూ.2లక్షలు జమ చేశారు. ఈ సందర్భంగా భిక్షపతి భారత ప్రభుత్వానికి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బందికి, మేనేజర్ ఐలయ్య ముఖ్య పాత్ర పోషించిన మహేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అందిన ఆర్థిక భరోసాను తమ పిల్లల చదువుల కోసం వినియోగించుకుంటామని తెలిపారు. ఈ సహకారం అందించిన బ్యాంక్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శాఖ మేనేజర్ ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు గ్రామీణ ప్రజలకు అపన్నహస్తంలా నిలుస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రఘునందన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ బరిగెల మహేష్, మహిళా సంఘాల సిపి ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి ఉత్సవాలు..

**ప్రజాపక్షం/రాయపర్తి:**మహా శివరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.21వేల ఆర్థికసాయం అందజేశారు. మహాశివరాత్రి పర్వదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ బరిగెల బాబు, మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్, ఉప సర్పంచ్ బక్క ఎల్లయ్య, కుక్కల భాస్కర్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, సామెందర్, గజవెల్లి రాజు, గజవెల్లి ప్రదీప్, పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మాధన్నపేట చెరువుకట్టపై ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో నేడు (ఆదివారం) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాటుచేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులుచెల్లించుకోవాలని ఆయల కమిటీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్య తెలిపారు. శనివారం మాదన్నపేట చెరువు కట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శివరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని ఏర్పాట్లపై ఆలయ కమిటీ, మాదన్నపేట అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి నిధుల నుండి శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యదర్శి పుట్ట నవీన్, కోశాధికారి , సభ్యులు సురేందర్, దూడల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాక్ పీస్‌తో శివలింగం తయారు

**ప్రజాపక్షం/కాటారం :** మండలకేంద్రంలోని గిరిజన బాలుర కళాశాల చిత్రకళ అధ్యపకుడు ఆడెపు రజినీకాంత్ చాక్‌పీస్‌తో శివలింగం తయారు చేసి ఆకట్టుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా చాక్‌పీస్‌పై గుండుపిన్నుతో 1.3 సెంటీమీటర్ల ఎత్తులో 1.5సెంటీ మీటర్ల వెడల్పుతో శివలింగాన్ని తయారు చేసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో శివరాత్రి సందర్భంగా 1.5 సెంటీమీటర్ల ఎత్తులో ఉండే 109 శివలింగాలను తయారు చేయడంతో పాటు అతి చిన్న జాతీయ జెండా తయారు చేసి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అభినందించారు.

## సిఎం కప్‌కు మైనార్టీ స్కూల్ విద్యార్థులు ఎంపిక



**ప్రజాపక్షం/ములుగు :** ఇటీవల ములుగు జిల్లా జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జరిగిన సిఎం కప్ క్రీడల్లో దేవగిరిపట్నంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత తెలిపారు. ములుగు జిల్లా రెండవ ఎడిషన్ ఆఫ్ చీఫ్ మినిస్టర్ కప్ 2025–26లో భాగంగా ఈ నెల 9, 10 తేదీలో రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు దేవగిరి పట్టణంలో గల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థినిలు అయిన జె ఆకాంక్ష యు–16, షార్ట్‌పుట్ గోల్డ్ మెడల్‌కు, పూజిత యు–14, రెజ్లింగ్ గోల్డ్ మెడల్‌కు, ఎస్‌కే రేష్మ యు–16 రెజ్లింగ్ గోల్డ్ మెడల్‌కు, ఎస్‌కే రిజ్వాన, పి శ్రీవేణిలు యు–16 వాలీబాల్‌కు, పి శ్రావ్య యు–16 కబడ్డీకి, జి సన యు–16, 6 వందల మీటర్ల పరుగు పందెంకు ఎంపికయ్యారు. వీరంతా ఈ నెల 20, 21, 23 తేదీలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత, పిఈటి ఎం రజిని, ఉపాధ్యాయిని బృందం, విద్యార్థిలను అభినందించారు.

## చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను అందించాలి



**ప్రజాపక్షం/ వరంగల్ :** చిన్నారులకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు అందించాలని జిల్లా డిప్యూటి మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్‌కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు ఆదేశాలతో మేరకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంగశాయిపేట పరిధిలోని అంగన్వాడి సెంటర్, పెరిక వాడలలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని పరశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో,కామెర్లు,కంటసర్పి,కోరింతదగ్గు,ధనుర్వాతము, మెదడువాపు,న్యుమోనియా ,మీజిల్స్,రూబెల్లా ,జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి చిన్నారులు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జయమని, విజయ అంగన్వాడి కార్యకర్త స్వరూప ,ఆశ కార్యకర్తలు జయ, లక్ష్మి అంగన్వాడి ఆయా రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## తిమ్మంపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బోడ ముత్తమ్మ గౌరమ్మ జ్ఞాపకంగా క్రికెట్ టోర్నమెంట్‌ను వారి మనుమలు బోడ శివయ్య, సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య, మండల నాయకులు మైప లాలయ్య, బసారికారి హరికృష్ణ, చిన్నపెల్లి నరసింహారావు, బసారికారి నాగార్జున, దుర్గం శివప్రసాద్, బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మోదుగు బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి జాతర సందడి

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర, చంద్రుగొండ, గొల్లపల్లి, క్రాస్ రోడ్డులో వెలిసిన మల్లికార్జున స్వామి జాతరను భక్తి పారవశ్యంలో పెద్ద పట్నం బోనాల చెల్లింపులు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లికార్జున స్వామి దేవస్థానం భక్తులతో కళకళలాడుతుంది. ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో పెద్దపట్నం, బోనాల చెల్లింపులు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతీ ఏడాది భక్తుల ఆరాధనతో నిర్వహించడమే ఈ జాతర గ్రామీణ ఆధ్మాత్మిక సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఆలయ పరిసర ప్రాంతం భక్తి గీతాలతో మార్మోగిపోనుండగా, ఒగ్గు కళాకారుల బృందం స్వామి మహిమలను గాన రూపంలో వినిపించనుంది. జాతర నిర్వహణ పనికర, చంద్రుగొండ, గొల్లపల్లి గ్రామ పెద్దల సహకారంతో సజావుగా సాగుతోందని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, శాంతి భద్రతల కోసం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి వారి కృపా కటాక్షాలను పొందాలని నిర్వాహకులు ఆహ్వానించారు. ఒగ్గు కళాకారుల బృందం, గొల్లపల్లి, వీరి ఆధ్వర్యంలో స్వామివారికి పెద్దపట్నం వేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదర్శ విద్యార్థులు

**ప్రజాపక్షం/కాటారం :** సిఎం కప్ క్రీడా పోటీల్లో కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థుల సత్తా చాటి నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 18 ఖోఖో పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి బంగారు పథకాలు సాధించారు. కబడ్డీలో అభినవ్, హ్యాండ్ బాల్ పోటీల్లో కృష్ణ తేజ, జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థులను పాఠశాల చైర్మెన్ జనగామ కురణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషిత అభినందించారు.రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## టాలెంట్ టెస్టులతో తార్కిక శక్తికి పదును..

### నెక్కొండలో ఫిజికల్ సైన్స్ మండల స్థాయి సమీక్ష విజయవంతం

### జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపిక



**ప్రజాపక్షం/నెక్కొండ :** విద్యార్థుల్లో పాఠశాల దశ నుండే తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు సైన్స్ టాలెంట్ టెస్టులు ఎంతో దోహదం చేస్తాయని నెక్కొండ జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి పేర్కొన్నారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహించబడింది. ఫోరం మండల కన్వీనర్లు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, సురేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షకు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక వైఖరిని పెంపొందించే లక్ష్యంతో ఈ పరీక్షలను విద్యాశాఖ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫిజికల్ సైన్స్ పట్ల విద్యార్థుల్లో నెలకొన్న అపోహలు, భయాలను తొలగించి వారిని భవిష్యత్ పోటీ పరీక్షలకు సిద్ధం చేయడమే ఫోరం ముఖ్య లక్ష్యమన్నారు. మండల కన్వీనర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్ టెస్టులు ప్రతిభావంతులైన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, సైన్స్, ఇంజనీరింగ్, పరిశోధన రంగాల వైపు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో బహుళైచ్చిన ప్రశ్నలతో నిర్వహించిన ఈ పరీక్షల్లో ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

**మండల స్థాయి విజేతలు...**

మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టెస్టులో అప్పలరావుపేట జడ్పి హైస్కూల్ విద్యార్థిని మార్త హర్షిణి, తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఈదునూరి వెన్నెల సమాన మార్కులతో ప్రథమ స్థానంలో గెలిచారు. అదే పాఠశాలకు చెందిన ఎన్ అక్షిత ద్వితీయ స్థానం సాధించింది. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి బహుమతులు అందజేశారు. ఈ ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నారని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు సంపత్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మి , సరిత, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## గూడూలో రెండవ రోజు శివరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు సనాతన శివలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెండవ రోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలు శనివారం ఉదయం సుప్రభాతసేవ శివాభిషేకం నవగ్రహ పూజ చండి హోమంలు నిర్వహించారు.మధ్యాహ్నం మహానైవేద్యం తీర్థ ప్రసాద వితరణ సమర్పించారు, సాయంత్రం మహాభజనలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులు ప్రత్యేక పూజులు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. రెండువ రోజు వుడుకల్లో ఆలయ కమిటి ప్రతినిధులతో నాటు శివభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నేడు మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో గూడూరు శివాలయంలో శివ భక్తుల కోలాహలం, ఓంకారనాదం, ఓం నమ శివాయ అంటూ భక్తుల స్వరాలతో ఆలయాలన్నీ మార్మోగనున్నాయి. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివాలయాన్ని రంగు రంగుల విద్యుత్ కాంతులతో అలంకరించి మహాశివరాత్రి పండుగ శోభను తెచ్చారు.

## కాళేశ్వరంలో వైభవంగా.. మహాశివరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో శనివారం మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 5:30 గంటలకు పార్వతి, సరస్వతి అమ్మవారికి పూర్ణాభిషేకం, ఉదయం 10 గంటలకు మంగళవాయిద్యాల నడుమ పాలపొరక కార్యక్రమం, దీపారాధన అనంతరం గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షా వస్త్రధారణ, ఋత్విక్ వర్ణన, మత్సంగ్రహణం, 11 గంటలకు దేవతారాధన, నవగ్రహా కళశారాధన మరియు నవగ్రహారాధన, 11:30 గంటలకు మండప దేవతారాధన, వృషభధ్వజారోహణం, సాయంత్రం 4 గంటలకు అగ్ని ప్రతిష్ట, రుద్రహవనం, రాత్రి 8 గంటలకు ఉత్సవ మూర్తుల ఊరేగింపు, ఎదురుకోలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈఓ మహేష్, స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ సిబ్బంది, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అందరి మన్ననలను పొందుకున్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులుగా కె సంధ్య ఎంఇఒగా ఎం స్ఫూర్తి ఇఒగా మన దీపక్ డిప్యూటీ ఇఒగా సంజన వ్యవహరించారు. మొత్తం 21 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు ఒక్కరోజు పాటలను బోధించడం జరిగింది. ఉత్తమ విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు రవికుమార్ బహుమతులు అందించారు.ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో పాల్గోని తమ ప్రతిభను కనబరచాలని రాబోయే కాలంలో ప్రతి ఒక్కరు ఉన్నతమైనటువంటి ఉద్యోగాలను చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వర్, లక్ష్మీపతి, పిడి బిక్షపతి, శ్రీనువాస్, షాహిదాలి,రాణి, నవీన్, చంద్రమౌళి, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/ములుగు :** ములుగు కెజిబివి పాఠశాలలో జనని ఫౌండేషన్, ములుగు సమన్వయంతో 20 మంది అనాథ, సెమి అనాథ బాలికలకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, జ్యామెట్రీ బాక్సులు, కలర్ పెన్నులు, స్కేల్స్ తదితర సామాగ్రిని విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు. జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజా మాట్లాడుతూ ములుగు జిల్లాలోని నిరుపేదలకు తమ సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెలలో 8వ, 9వ, 10వ తరగతి బాలికలకు హైజీన్ కిట్లు అందజేశామని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనని ఫౌండేషన్ ములుగు ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో జనని ఫౌండేషన్ సిబ్బంది బిక్షపతి గౌడ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఏడుపాయల మహాజాతరకు సర్వం సిద్ధం

### కళకళలాడుతున్న ఏడుపాయల



**ప్రజాపక్షం/పాపన్నపేట:** తెలంగాణలో రెండవ అతి పెద్ద మహా జాతర ఏడుపాయల.. వనదుర్గాదేవి క్షేత్రంలో వరకు మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు మహా జాతర జరగనున్నది. ఈ జాతరకు సుమారు పది లక్షల మేర భక్తులు వస్తారని అధికారులు అంచనా వేసి భారీ ఏర్పాటు చేశారు. ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో జరుగనున్న మహాజాతరకు రాష్ట్ర,రాషేతర ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో విచ్చేస్తూ ఉంటారు. మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు లక్షల్లో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాల్గొని వెళ్తుంటారు. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. అమ్మవారి ఆలయం రంగురంగు పూలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సింగూర్ నుండి నీటిని విడుదల చేయడంతో మంజీరా నది అమ్మవారి ఆలయం నుండి గలగల పారుతుంది. ప్రత్యేక క్యూ లైన్ లో చలవ పందిళ్లు, వీధిలైట్లు, రంగురంగుల విద్యుత్ దీపాలతో వెల్కమ్ బోర్డులు, స్నానాలకు షవర్ బాతులు, బస్టాండ్ నుండి ఆలయం వరకు మినీ బస్సులు, ప్రసాద కౌంటర్లు, విఐపి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు,భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ లో ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు వివిధ శాఖల అధికారులు జాతరలో విధులు నిర్వహించనున్నారు.

## గ్రామంలో నిఘా నేత్రాలు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** దొంగతనాల నివారణకు, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి నిఘా నేత్రాలు దోహద పడతాయని సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గ్రామ నిధుల నుండి 3 సీసీ కెమెరాలు సుమారు 60 వేల రూపాయల విలువ గల కెమెరాల ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిఘా నేత్రాల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు, దొంగతనాలు వంటి వాటిని అరికట్టవచ్చన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడీ భూపతి రెడ్డి, మ్యాదరి నర్సింలు, పోశెట్టి, పిట్ల రమేష్, వడ్ల యాదగిరి, బోయినీ బాలరాజు తదితరులు ఉన్నారు.



## ఉమామహేశ్వర ఆలయంలో జాతర బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో గల ప్రసిద్ధ ఉమామహేశ్వర ఆలయంలో నేటి నుంచి నిర్వహించే రథోత్సవం, జాతర బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. కుర్నాపల్లి గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించే చిన్న రథోత్సవానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారని ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆలయ ఛైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్న పూజలు నిర్వహించడం జరుగుతుందని,



16న ఉపవాస దీక్షా పరులకు అన్న ప్రసాద వితరణ, 18న శ్రీ ఉమా మహేశ్వరుల కల్యాణం, నాగవెల్లి, 19న సాయంత్రం పెద్ద రథోత్సవం, 20న చక్రతీర్థం, పల్లకి సేవా కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఛైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## సేవలాల్ జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా సెలవుగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 15న సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని ఎఐబిఎస్ఎస్ మోపాల్ మండల అధ్యక్షులు బాలునాయక్ కోరారు. దేశంలో 15 కోట్ల జనాభా కలిగి ఉన్న బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహారాజ్ బంజారాల సమాజాభివృద్ధికి చైతన్యానికి బంజారా బిడ్డలను భక్తి మార్గంలో నడిపించేలా చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కృషి చేశారన్నారు. అలాంటి శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని పార్లమెంట్లో సేవలాల్ మహారాజ్ జయంతి మాట్లాడిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 50 లక్షల జనాభా కలిగి ఉన్న బంజారా గిరిజనులు రాష్ట్ర ప్రబుత్వం ఈనెల 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సెలవు దినం లేకపోవటంతో మా ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15న అన్ని పాఠశాలలు కాలేజీలకు అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని మండల అధ్యక్షులు బాలునాయక్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డిని కోరుతుఅన్నమన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జలందర్, నరేష్, హోమ్‌సింగ్, జోర్‌సింగ్, గౌతమ హరిలాల వినోద్, పరశురాం పాల్గొన్నారు.

## బిజెపి అంటే విలువలు కలిగిన పార్టీ

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** కార్పొరేటర్‌లను ఎత్తుకుపోయే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది అని విలువలతో కూడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మునిసిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిజామాబాద్ ప్రజలు బిజెపికి బ్రహ్మాండమైన విజయాన్ని అందించారని మైనార్టీలకు ఎక్కువగా ఉన్నటువంటి నిజామాబాధ్‌లో బిజెపికి 28 స్థానాలలో విజయం సాధించడం గొప్ప విషయమన్నారు.

పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు తమ ఆత్మాబిమానాన్ని చంపుకునేవారని అన్నారు. గతంలో ఎంఐఎం అధినేత అక్బరుద్దీన్ ఓవైసి కాంగ్రెస్‌ను తీవ్రంగా దూషించాడు. ఇప్పుడు అదే పార్టీ మద్దతు నిజామాబాద్‌లో మునిసిపల్ ఛైర్మన్ పదవి కైవసం చేసుకోవటానికి ఏర్పాటయిందన్నారు. రానున్న కాలం బిజెపికి పూర్తి అధికారం ఇస్తారన్న విశ్వాసం ఉందని ఆ దిశగా ప్రజలు తమ యొక్క నిర్ణయాన్ని తెలియజేయటంలో ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. రాబోయే కాలంలో నిజామాబాద్ పేరును ఇందూరు నగరంగా మార్చే వీలుందని అందుకు తమ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపడం జరుగుతుందని నిజామాబాద్ ఇందూరుగా పేరు మార్పు ఖాయమన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, నాయకులు తదితరులున్నారు.

## వేసవిని దృష్టిలో ఉంచుకొని అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మల్లాపూర్ మండల కేంద్రంలో అదనంగా మూడు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు సబ్ డివిజన్ ఏడిఈ అమరేందర్ శనివారం తెలిపారు.100kva ట్రాన్స్ఫార్మర్లు రెండు, ఒకటి 160kva అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించామని, మహాశివరాత్రి జాతర సందర్భంగా కొండకింద ఒక అదనపు 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి మెట్పల్లి డిఈ మధుసూదన్ చేతుల మీదుగా ప్రారంభించమన్నారు. అదే విధంగా జాతర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఏడిఈ అమరేందర్,



ఏఈ వినీత్, లైన్మెన్ రవితేజ,ఆలయ కమిటీ ఛైర్మన్ రాజన్న, వైస్ ఛైర్మన్ ఇల్లెందుల తుకారాం, సభ్యులు జీవన్ రెడ్డి ,తిరుపతి ,రాజం తదితరులున్నారు.

## ఎడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు

### మెదక్ జిల్లా ఎస్‌పి, శ్రీనివాస రావు ఐపీఎస్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరిగే ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్‌పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు, భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసు సిబ్బంది సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. క్యూ లైన్స్ తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్స్ దాటి రాకూడదని అన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని కోరారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించవద్దని హెచ్చరించారు.

## రథోత్సవం ఉరేగింపు రోడ్డు పరిశీలన

**ప్రజాపక్షం/మోర్తాడ్:** రథోత్సవం ఉరేగింపు రోడ్డును మోర్తాడ్ ఎస్సై రాము శనివారం పరిశీలించారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని మోర్తాడ్‌లో రథోత్సవ ఉరేగింపు రోడ్డును పరిశీలించినట్లు ఎస్సై రాము తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర ఆలయం నుంచి ఆదివారం రథోత్సవం, ఉరేగింపుతో చావు గద్దె వరకు తీసుకెళ్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎస్సై రాము, స్థానిక గ్రామ సంఘం సభ్యులతో కలిసి రథోత్సవ ఉరేగింపు రోడ్డు ప్రాంతాలను పరిశీలించారు. చావు గద్దె వద్ద గుంతలు ఉన్న భూమిని వీడీసీ సభ్యులు ట్రాక్టర్ల సహాయంతో చదును వేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని




**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల శ్రీ స్వామి వివేకానంద మిని స్టేడియంలో శనివారం నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో అండర్18 షాట్ పుట్,డిస్కస్ త్రో లో (గర్ల్స్) విభాగంలో చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం నూకపెల్లి మోడల్ స్కూల్ విద్యార్థి సుల్తాన్ వైష్ణవి గోల్డ్ ,సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపల్ ఆదిత్య తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్, పిజికల్ డైరెక్టర్ మల్యాల రమేష్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అభినందించారు.

## వైభవంగా ఇరుముడి యాత్ర గిరి ప్రదక్షిణ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయం నుండి శివ స్వాములు చేపట్టిన ఇరుముడి యాత్ర శనివారం వైభవంగా కొనసాగింది.శివ స్వాములు నెత్తిన ఇరుముడి ఎత్తుకొని చేపట్టిన యాత్ర ఊరేగింపుగా బయలుదేరి ఆడుతూ పాడుతూ శ్రీ కనక సోమేశ్వర కొండ వరకు సాగింది. తదనంతరం శివ స్వాములు, చిన్న పెద్ద తేడా లేకుండా భక్తులు కాలినడకన గిరి ప్రదక్షణ చేసి స్వామివారిని దర్శించుకున్నారు. శివ స్వాములు స్వామివారికి కొండపైన ఇరుములను సమర్పించి మొక్కులను చెల్లించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొండ కింద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శివదీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ మొదటి విజేత రయాన్

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలలో వెంకట్రావు పేట గ్రామానికి చెందిన రయాన్ మొదటి విజేతగా నిలిచారు. శనివారం జరిగిన పోటీల్లో రయాన్ మొదటి విజేతగా నిలువగా నిర్వాహకులు అభినందించి మెడల్ ను అందించారు.రయాన్ కి చిన్నతనం నుండి క్రీడలు పట్ల ఆసక్తిని పెంచుకొని క్రీడల్లో రాణించడం అభినందనీయమని కొనియాడారు. రయాన్ మొదటి విజేతగా నిలవడంతో పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

